క్రీడలతో మానసికోల్లాసం

క్రికెట్ క్రీడాకారులతో డీఈవో వెంకటేశ్వరచారి

అశ్వాపురం, డిసెంబర్ 21: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి అన్నారు. ఈనెల 23వ తేదీ నుంచి అశ్వాపురం మండల కేంద్రంలోని గౌతమినగర్‌కాలనీలో నిర్వహించే 67వ రాష్ట్రస్థాయి పాఠశాల అండర్-17 బాలికల క్రికెట్ పోటీల ఏర్పాట్లను గురువారం పరిశీలించి మాట్లాడారు. ఈ క్రీడాపోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి 10 జిల్లాల నుంచి పాల్గొంటున్న క్రీడాకారులకు అవసరమైన వసతి ఏర్పాట్లు కల్పించిన గౌతమినగర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వీ వీరాస్వామి, నిర్వాహకులు జిల్లా పాఠశాలల క్రీడాసమాఖ్య ప్రధాన కార్యదర్శి స్టెల్లా జ్ఞానవతి, గౌతమినగర్ స్పోర్ట్స్ ఇంచార్జి కందుల శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్‌కుమార్, వీరన్న, నరేశ్ పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

మణుగూరు టౌన్, డిసెంబర్ 21: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను జిల్లా విద్యాశాఖాధికారి ఎం వెంకటేశ్వరచారి గురువారం సందర్శించారు. సమితిసింగారం లోని ప్రాథమిక పాఠశాల, సాయినగర్ ప్రాథమిక పాఠశాల, రామానుజవరం, మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్‌ను సందర్శించారు. పాఠశాలల్లో విద్యా బోధన, మధ్యాహ్న భోజనం నిర్వహణ, ఎఫ్‌ఆర్‌ఎస్ అటెండెన్స్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందికి నోటీసులు ఇవ్వాలని ఎంఈవోలను ఆదేశించారు. అనంతరం డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు భోదన పట్ల నిర్లక్షాన్ని ప్రదర్శిస్తే సహించేది లేదని, పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు షోకాజునోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో విద్యా శాఖ జిల్లా సెక్టోరియల్ అధికారులు ఎస్‌కే సైదులు, ఎన్ సతీశ్‌కుమార్, ఎంఈవో వీరాస్వామి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింగరేణి మణుగూరు ఉత్తమ ఉద్యోగులు వీరే

మణుగూరుటౌన్, డిసెంబర్ 21: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వివిధ గనులు, డిపార్టుమెంట్లలో విధులు నిర్వహిస్తూ ఎటువంటి సమస్యలు లేకుండా అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ అధికారి, ఉద్యోగులను గుర్తించి సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో ఏరియా జీఎం దుర్గం రామచందర్ సన్మానం నిర్వహించనున్నారు. మణుగూరు ఏరియాలో పీకేఓసీ జూనియర్ మైనింగ్ అధికారి దొడ్డల సుధాకర్ బాబు, 132కేవీ సబ్‌స్టేషన్ డీవైఎస్ఈ(ఈఅండ్ఎం) కోట రాజిరెడ్డి, ఎంఎన్‌జీ ఓసీ అడిషనల్ మేనేజర్ వెన్నం నవీన్, పీకేఓసీ హెడ్‌ఓవర్‌మెన్ కాల్వల కుమారస్వామి, కేపీయూజీ సీనియర్ మైనింగ్ సర్దార్ గజ్జల నారాయణ, ఏరియా ఆస్పత్రి సీనియర్ ఆయా బుద్దరాజు రమాదేవి ఉత్తమ ఉద్యోగులుగా, ఏరియా ఉత్తమ సేవాసభ్యులుగా షాకీరాబేగం, జమీల, శోభలు ఎంపికయ్యారని ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

5వ తరగతిలో ప్రవేశానికి ఆహ్వానం

భద్రాచలం, డిసెంబర్ 21: 2024-24 విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాలల్లో (ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్) విద్యార్థులకు 5వ తరగతి ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు జనవరి 6వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో రూ. 100లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసేందుకు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, అభ్యర్థి సంతకం, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, మొబైల్ నంబర్ అవసరమని వివరించారు. ఫిబ్రవరి 11న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి సమాచారానికి http:// tgcet. cgg.gov.in లేదా https://www.tgtwgurukulam.Telangana.gov.in చూడవచ్చని, సమీపంలో ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

'సింగరేణి డే' ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 21: జిల్లాకేంద్రంలోని ప్రకాశం మైదానంలో ఈనెల 23న నిర్వహించనున్న సింగరేణి డేకు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని వేడుకల కన్వీనర్, జీఎం పర్సనల్ బస వయ్య ఆదేశించారు. గురువారం ఆయన మైదానంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు. అతిథులు, సింగరేణీయులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనలో ఏజీఎం పర్సనల్ కె.శ్రీనివాసరావు, సూపర్‌బజార్ ఎండీ శామ్యూల్ సుధాకర్, డీజీఎం సివిల్ రాజశేఖర్, డీజీఎం మెయిన్ వర్క్‌షాప్ రాజీవ్‌కుమార్, డీవైపీఎం సుశీల్, డీవైఎస్ఈ రవికుమార్, సీనియర్ పీవో జీకే కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

దమ్మపేట రూరల్, డిసెంబర్ 21: చెరుకు లోడు చేస్తున్న లారీని బైక్ ఢీకొన్న ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్తుపల్లి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన బేతి నాగేంద్రబాబు (30) దమ్మపేట మండలం పెద్దగొల్లగూడెం గ్రామంలో బంధువుల ఇంటివద్ద వుంటూ తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం రాత్రి నాగేంద్రబాబు పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన రావుల శ్రీనుతో కలసి పార్కలగండి వైపు వెళ్తుండగా రోడ్డు పక్కన చెరుకు లోడు చేస్తున్న లారీని ఢీకొట్టడంతో నాగేంద్రబాబు, శ్రీను అక్కడికక్కడే మృతి చెందారు. నాగేంద్రబాబు తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు మేరకు ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కేయూ వాలీబాల్ జట్టుకు ఎంపిక

మహేష్

లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 21: మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల బీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థి సీహెచ్ మహేశ్ ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన కాకతీయ యూనివర్సిటీ వాలీబాల్ సెలక్షన్లలో కేయూ జట్టుకు ఎంపికైనట్లు యూనివర్సిటీ అధికారులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ హవీలా, క్రీడా కమిటీ సభ్యులు డీ.రమేష్, డాక్టర్ వెంకటేశ్వర్లు.. సదరు విద్యార్థిని ప్రశంసించారు. విద్యార్థిని ప్రోత్సహించిన కళాశాల పీడీ శ్రీనివాసరావును కూడా అభినందించారు. శుక్రవారం నుంచి ఈ నెల 25 వరకు కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో జరిగే సౌత్‌జోన్ అంతర్ యూనివర్సిటీ వాలీబాల్ పోటీల్లో అతడు కేయూ జట్టు తరపున ఆడనున్నాడు.

27నే సింగరేణి ఎన్నికలు

- హైకోర్టు తీర్పుతో ఎన్నికల నిర్వహణకు ఆర్ఎల్‌సీ ఏర్పాట్లు
- 'గుర్తింపు' కోసం బరిలోకి దిగేందుకు సై అంటున్న సంఘాలు
- 11 ఏరియాల్లో 84 పోలింగ్ కేంద్రాలు.. 11 కౌంటింగ్ సెంటర్లు..
- సింగరేణి వ్యాప్తంగా ఓటర్లుగా ఉన్న 39,809 మంది కార్మికులు



ఎన్నికల ప్రచారంలో టీబీజీకేఎస్ నాయకులు

39,809 మంది ఓటర్లు..

కార్మికులే ఓటర్లుగా ఉన్న కార్మిక ప్రాంతాల్లో వారు ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిద్ధమవుతున్నారు. మొత్తం 11 ఏరియాల్లో 39,809 మంది ఓటర్లు ఉన్నట్లు రీజినల్ లేబర్ కమిషన్ గుర్తించింది. కార్పొరేట్‌లో 1,191 మంది, కొత్తగూడెం ఏరియాలో 23,031 మంది, ఇల్లెందులో 613 మంది, మణుగూరులో 2,452, రామగుండం-1లో 5,404, రామగుండం-2లో 3,557, రామగుండం-3లో 3,884, భూపాలపల్లిలో 5,395 మంది, బెల్లంపల్లిలో 998, మందమర్రిలో 4,838, శ్రీరాంపూర్‌లో 9,149, నైనీలో నలుగురు ఓటర్లు ఉన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 21 (నమస్తే తెలంగాణ)/ కొత్తగూడెం సింగరేణి: ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు రానేవచ్చాయి. నిన్న మొన్నటి వరకు కోర్టులో కేసు ఉండడంతో ఎన్నికలకు బ్రేక్ పడుతుందనే ఊహాగానాలు వెల్లువెత్తాయి. కానీ.. ఈ నెల 27న యథావిధిగా ఎన్నికలు నిర్వహించాలని తాజాగా హైకోర్టు తీర్పునివ్వడంతో సింగరేణి ఎన్నికలు జరిపేందుకు రీజినల్ లేబర్ కమిషన్ (ఆర్ఎల్‌సీ) ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల ముందు నుంచే కార్మిక సంఘాల నాయకులు ప్రచారంలో ఉండగా.. తాజాగా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో ఉన్న ఏరియాల్లో మరోసారి గులాబీ జెండాను ఎగురవేసేందుకు కార్మికులు సిద్ధమవుతున్నారు. 2017లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నల్లనేలపై గులాబీ జెండా ఎగురవేసిన విషయం విదితమే.

పోటీకి సై అంటున్న కార్మిక సంఘాలు..

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలపై స్పష్టత రావడంతో కార్మిక సంఘాల నాయకులు పోటీకి సై అంటున్నారు. గుర్తింపు సంఘంగా విజయం సాధించేందుకు ఆయా సంఘాల నాయకులు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. 1998లో సింగరేణిలో ఎన్నికలు ప్రారంభం కాగా.. ఇప్పటి వరకు ఆరుసార్లు ఎన్నికలు జరిగాయి. 1998 నుంచి వరుసగా రెండుసార్లు ఏఐటీయూసీ విజయం సాధించగా.. 2003లో ఐఎన్‌టీయూసీ గెలుపొందింది. 2007లో మరోసారి ఏఐటీయూసీ విజయం సాధించగా.. 2012, 2017 ఎన్నికల్లో టీబీజీకేఎస్ రెండుసార్లు విజయదుందుభి మోగించింది. తాజా ఎన్నికల్లోనూ మరోసారి గెలుపు కోసం టీబీజీకేఎస్ పోటీ పడుతోంది. 11 ఏరియాల పరిధిలో ఎన్నికలు జరుగనున్నాయి.

ఎన్నికల నిర్వహణకు ఆర్ఎల్‌సీ ఏర్పాట్లు..

హైకోర్టు తీర్పుతో ఎన్నికల నిర్వహణ అనివార్యం కావడంతో రీజినల్ లేబర్ కమిషన్ ఎన్నికల నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. సింగరేణి వ్యాప్తంగా 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 11 కౌంటింగ్ సెంటర్లను అందుబాటులో ఉంచింది. టీబీజీకేఎస్ సహా 13 సంఘాలు పోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగా.. ఈ నెల 27న ఎన్నికలు జరుగనున్నాయి.

కొత్తగూడెంలో 'ట్రిపుల్ తలాక్' కేసు

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 21: ట్రిపుల్ తాలక్‌కు వ్యతిరేకంగా ఓ మైనారిటీ మహిళ చేసిన ఫిర్యాదు మేరకు కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు బుధవారం రాత్రి కేసు నమోదు చేశారు. బాధితురాలు, పోలీసుల కథనం ప్రకారం.. పాల్వంచ మండలం బొల్లోరుగూడేనికి చెందిన షేక్ జమీల్‌కి కొత్తగూడెం మేదరబస్తీకి చెందిన కరిష్మాతో 2013 ఆగస్టు 15న పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. జమీల్, కరిష్మా దంపతులకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కొంతకాలంగా వీరి మధ్య మనస్పర్థలు ఏర్పడి వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో వేధింపులు తీవ్రం కావడంతో కరిష్మా తన పుట్టింటికి వెళ్లి అక్కడే ఉంటోంది. తన భార్య దూరంగా ఉంటున్న నేపథ్యంలో జమీల్ ఇద్దరు సాక్షుల సమక్షంలో ట్రిపుల్ తలాక్ చెప్పాడు. మెహర్ కింద రూ.5 వేలు డీడీ తీశాడు. అనంతరం ఈ ఏడాది జూలై 12న తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసులు పంపాడు. దీంతో అదే నెలలో బాధితురాలు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అప్పటికీ పోలీసులు స్పందించకపోవడంతో సదరు మహిళ జూలై 18న జాతీయ మైనారిటీ కమిషన్‌ను ఆశ్రయించి ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా పిటిషన్ వేసింది. దీంతో మైనారిటీ కమిషన్ సిఫారసు మేరకు బాధితురాలి ఫిర్యాదు స్వీకరించిన త్రీటౌన్ పోలీసులు.. సెక్షన్ 4 ది ముస్లిం ఉమెన్ యాక్ట్ 2019 (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్ ఆన్ మ్యారేజ్) కింద నిందితుడు జమీల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

రేపు హనుమాన్ చాలీసా అఖండ పారాయణం

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 21: స్థానిక రైటర్‌బస్తీలోని త్రిమాత దేవాలయంలో ఈ నెల 23న శ్రీహనుమాన్ చాలీసా అఖండ పారాయణ సప్తాహం నిర్వహించనున్నట్లు హనుమత్ సేవా సమితి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. 24న రామనామ సంకీర్తనం, హనుమత్ వ్రతం, మహాప్రసాద వితరణ ఉంటాయని వివరించారు.

సెమీ క్రిస్మస్ వేడుక

పాల్వంచ, డిసెంబర్ 21: పాల్వంచ పట్టణ పరిధిలోని కేటీపీఎస్ ఏడో దశ అకౌంట్స్ విభాగంలో బుధవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుక జరిగింది. ఏడోదశ 5, 6 దశల సీఈలు వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సీఈ శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. సూపరింటెండెంట్ ఇంజినీర్లు, డీవైసీసీలు, ఎస్ఎస్‌వోలు పాల్గొన్నారు.

దండకారణ్యంలో మావోయిస్టుల విధ్వంసకాండ

జవాన్లు, పోలీసులు లక్ష్యంగా ఘాతుకాలు
ప్రయాణికుల వాహనాలకు నిప్పు..
ఆగడాల కట్టడికి భద్రతాదళాల కూంబింగ్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 21: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మావోయిస్టులు తమ ఉనికిని చాటుకునేందుకు విధ్వంసానికి పాల్పడుతున్నారు. గడిచిన వారం రోజుల్లో జరిగిన వేర్వేరు విధ్వంసకర ఘటనల్లో ఆరుగురు జవాన్లు గాయపడ్డారు. ఒక రిద్దరు మృతిచెందారు. మరోవైపు ఎదురుకాల్పుల్లో పలువురు మావోయిస్టులూ మృతిచెందారు. ఈనెల 14న కాంకేర్ జిల్లా పర్తాపూర్ అటవీ ప్రాంతంలో అమర్చిన మందుపాతర పేలి అఖిలేష్ రాయ్ అనే జవాన్ మృతిచెందాడు. 17న సుక్మా జిల్లా జగర్‌గుండా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉర్సుగల్ అటవీ మార్గంలో ల్యాండ్ మైన్ పేలి సీఆర్పీఎఫ్ 165వ బెటాలియన్‌కి చెందిన ఎస్సై సుధాకర్‌రెడ్డి మృతిచెందారు. 20న సుక్మా జిల్లా నాగారం- కొత్తపల్లి అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు నక్సల్స్ మృతిచెందారు. బుధవారం రాత్రి సైతం మావోయిస్టులు సుక్మా జిల్లా కొంట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ టిప్పర్, ఓ కారుకు నిప్పు పెట్టారు. భారత్ బంద్ పేరుతో రహదారులపై కరపత్రాలు వదిలారు. వరుస ఘటనలతో తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఉమ్మడి పోలీస్ యంత్రాంగం మావోయిస్టుల ఘాతుకాలకు చెక్ పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఆయా ప్రాంతవాసులను అప్రమత్తం చేసి హై అలెర్ట్ ప్రకటించాయి. ప్రత్యేక బలగాలతో మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్నాయి.

టీబీజీకేఎస్‌ను గెలిపించాలి

మాట్లాడుతున్న ప్రభాకర్‌రావు

మణుగూరు టౌన్, డిసెంబర్ 21: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దేశంలో ఏబొగ్గు పరిశ్రమలో లేనటువంటి అనేక అభివృద్ధి, సంక్షేమ, నూతన హక్కులు సాధించిన టీబీజీకేఎస్ ను ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిపించాలని మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షుడు వూకంటి ప్రభాకర్‌రావు అన్నారు. గురువారం ఓసీ-4 పిట్ సెక్రెటరీ ఈసం శ్రీను అధ్యక్షతన నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. మొదటిసారి సింగరేణిలో గెలిచిన ఏఐటీయూసీ కార్మికుల హక్కులను తనాఖా పెట్టి ప్రైవేటీకరణకు ఊపిరిపోస్తే, తర్వాత గెలిచిన ఐఎన్‌టీయూసీ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను పోగొట్టడమే కాకుండా నేడు టీబీజీకేఎస్‌పై అసత్య ఆరోపణలు చేస్తుండడం దుర్మార్గమన్నారు. రానున్న ఎన్నికల్లో బ్యాలెట్‌పై ఉన్న 9వ నెంబర్ బాణం గుర్తుపై కార్మికులందరూ ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, కాపా శివాజీ, ఎస్‌వీఎస్ఎన్ వర్మ, ఈసం శ్రీను, వేణు, ఇమ్మాన్, పిట్ సెక్రెటరీలు, పిట్‌కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో పిల్లలు/పెంపుడు జంతువుల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

* I, KALIKIVAYI SRI LAXMI CHANGED MY NAME AS KALIKIVAYI SRI LAKSHMI, W/o. KALIKIVAYI HARI, R/o. H.NO. 3-1-235/1A, VIDYANAGAR COLONY, CHUNCHUPALLI, KOTHAGUDEM - 507101, B.K.DIST.
KMM-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

టీవీలు అందజేస్తున్న విజేత

అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ ఈడీ టీవీలు

చండ్రుగొండ, డిసెంబర్ 21: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆట పాటల ద్వారా విద్యనందించేందుకు ఎల్ఈడీ టీవీలు అందజేస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారి వేల్పుల విజేత అన్నారు. గురువారం చండ్రుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని సాక్ష్యం అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ఈడీ టీవీలను అందించారు. ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని 2,060 అంగన్‌వాడీ కేంద్రాల్లో 350 కేంద్రాలను సాక్ష్యం అంగన్‌వాడీ కేంద్రాలుగా గుర్తించి వాటికి టీవీలు అందజేశామన్నారు. ఎంపీపీ పార్వతి, సీడీపీవో నిర్మలా జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'పామాయిల్' విస్తరణ పూర్తికావాలి

అశ్వారావుపేట, డిసెంబర్ 21: పామాయిల్ ఫ్యాక్టరీ విస్తరణ పనులను నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆయిల్‌ఫెడ్ పీఅండ్‌పీ మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. అశ్వారావుపేట, దమ్మపేట మండలం అప్పారావుపేట ఫ్యాక్టరీల విస్తరణ పనులను గురువారం ఆయన తనిఖీ చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఆయన వెంట అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీ మేనేజర్లు ఆకుల బాలకృష్ణ, కల్యాణ్ తదితరులు ఉన్నారు.

పనులను తనిఖీ చేస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేత

క్రీడాసామగ్రి అందజేస్తున్న అధికారులు

అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 21: మండలంలోని అన్నదైవం పాఠశాలలో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం క్రీడా సామగ్రిని అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, అధికారులు వెంకటేశ్వరరావు, జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన కాంగ్రెస్ నాయకులు

టేకులపల్లి, డిసెంబర్ 21: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, మహిళాశిశు సంక్షేమశాఖల మంత్రి సీతక్కను టేకులపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మ్యానిఫెస్టో ప్రకారం గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, కనీస వేతనం అందజేయాలని, చెల్లించాలని, అంగన్‌వాడీ టీచర్లకు నెలకు రూ.18వేలకు పెంచాలని మంత్రికి వినతి పత్రం చేశారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు భూక్యా చందర్‌సింగ్‌రాథోడ్, భూక్యా ఈశ్వర్‌నాయక్, బర్మావత్ అరుణ్, బానోత్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

శాఖ గ్రంథాలయాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

ఇల్లెందు, డిసెంబర్ 21: పట్టణంలోని గోవింద్ సెంటర్ సమీపంలో ఉన్న శాఖ గ్రంథాలయాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి కావాల్సిన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. త్వరలో జేకే కాలనీలోని డిజిటల్ గ్రంథాలయాన్ని ప్రారంభించనున్నామని తెలిపారు.

ఆధార్ సెంటర్లను పెంచాలి

భద్రాచలం, డిసెంబర్ 21: పట్టణంలోని హెడ్ పోస్టాఫీసులో, యూనియన్ బ్యాంక్ లో ఆధార్ సెంటర్లు రెండు మాత్రమే ఉన్నాయని, దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా ఆధార్ సెంటర్లను పెంచాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ల నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబుకు వినతిపత్రం సమర్పించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కేంద్రాలను పెంచేందుకుకు కృషి చేస్తానన్నారు. సంఘం నాయకులు కేఎస్ఎల్వీ ప్రసాద్, డీ కృష్ణమూర్తి, వై మంగయ్య, నాళం సత్యనారాయణ, సుబ్బయ్య చౌదరి, రాజబాబు, మురళీకృష్ణ, టీ శివప్రసాద్ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి సువర్ణ పుష్పార్చన

పాల్వంచ రూరల్, డిశంబర్ 21: మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం అర్చకులు అమ్మవారికి సువర్ణ పుష్పార్చన చేపట్టారు. హారతి, మంత్ర పుష్పం, నివేదన వంటి పూజలు చేశారు. ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణ అధికారి రజనీకుమారి, ఆలయ కమిటీ చైర్మన్ మహీపతి రామలింగం, ధర్మకర్తలు పర్యవేక్షించారు. 25న యాగశాలలో చండీ హోమం చేపడతామని తెలిపారు.

26 నుంచి గురుదత్తాత్రేయ జయంత్యుత్సవాలు

సారపాక, డిసెంబర్ 21: సారపాక రాజీవ్‌నగర్‌లోని షిర్డీ సాయిబాబా మందిరంలో ఈనెల 26 నుంచి శ్రీగురుదత్తాత్రేయ జయంతి మహోత్సవాలు నిర్వహించనున్నట్లు మందిర కమిటీ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 26న ఉదయం సుప్రభాత సేవ, కాకడ హారతి, పంచామృతాలతో అభిషేకాలు, గోత్ర నామాలతో, బంగారు పుష్పాలతో అర్చన ఉంటుందని తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదానం, రాత్రి పల్లకి సేవ, పవళింపు సేవ ఉంటాయని వివరించారు.

కరోనా వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలి

పినపాక, డిసెంబర్ 21: రోజురోజూకు కరోనా వ్యాప్తి చెందుతుండడంతో కేసులు పెరుగుతున్నాయని వైద్యారోగ్యశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సూచించారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, అవసరమైతే తప్ప బయటికి రావద్దన్నారు. జ్వరం, దగ్గు, గొంతునొప్పి, జలుబు శ్వాస ఇబ్బందులు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

ఇసుక డంప్‌ల సీజ్

మణుగూరుటౌన్, డిసెంబర్ 21: మండలంలోని రామానుజవరం, కొండాయిగూడెం ప్రాంతాల్లో నిల్వచేసిన ఇసుక డంపులను రెవెన్యూ సిబ్బంది గురువారం సీజ్ చేశారు. రామానుజవరం గుట్టపై సీజ్ చేసిన ఇసుక డంపులను, గుట్టుమల్లారం సమీపంలోని బ్రహ్మంగారిగుట్ట ఏరియాలో ఆక్రమణకు గురైన గ్రావెల్‌ను గురువారం మైనింగ్ ఏడీ జైసింగ్ పరిశీలించారు.

మహిళలకు క్రీడ